మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

సెప్టెంబరు, 2022 సంపుటి 12 , సంచిక 4

www.namastenri.net






Happy Ganesh Chaturthi



# రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభం

3వ పేజీలో...



రెబల్‌స్టార్ కృష్ణంరాజు మృతి 12వ పేజీలో...



బ్రిటన్ రాణి మృతి... 10వ పేజీలో...



జాతీయ రాజకీయాలపై దృష్టి... 4వ పేజీలో...

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.


TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.





**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.



**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40+ acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభం




కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఘనంగా ప్రారంభమైంది. కన్యాకుమారి నుంచి జాతీయ పతాకం చేబూని తొలి అడుగు వేశారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు రాహుల్ గాంధీ కన్యాకుమారిలోని వివేకానంద మెమోరియల్‌ను సందర్శించారు. మిలే కదంజుడే వతన్ నినాదంతో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాత్, చత్తీస్‌ఘఢ్ సీఎం భూపేష్ భాఘేల్ సహా పలువురు నేతల సమక్షంలో గాంధీ మంటపం నుంచి పాదయాత్ర ప్రారంభించారు.

దేశవ్యాప్తంగా దాదాపు నేలమట్టమైపోయిన పార్టీని తిరిగి పునరుత్తేజం చేయాలంటే పాదయాత్ర తప్పనిసరని కాంగ్రెస్ భావించింది. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి స్వయంగా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలైన భారత్ జోడో యాత్ర. 12 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో సుమారు 3500 కిలోమీటర్లతో ఈ పాదయాత్ర సాగుతుంది. దాదాపు 122 పార్లమెంటు నియోజకవర్గాల మీదుగా రాహుల్ యాత్ర సాగుతుంది. అసలీ యాత్రకు రాహుల్ ఎందుకు దిగారు ? అంటే కాంగ్రెస్‌కు మళ్లీ పూర్వవైభవం తీసుకురావడంకోసమే. ప్రస్తుతం చత్తీస్ ఘడ్ రాజస్థాన్‌లో తప్ప ఇంకే రాష్ట్రంలోను కాంగ్రెస్ అధికారంలో లేదు. పార్లమెంటులో కూడా కేవలం 59 స్థానాలకు మాత్రమే పరిమితమైపోయింది. ఇదే పరిస్థితి కంటిన్యు అయితే ఒకపుడు దేశంలో కాంగ్రెస్ అనే పార్టీ ఉండేదని జనాలు చరిత్ర పాఠాల్లో చదువుకునేందుకు మాత్రమే మిగిలిపోతుంది. ఆ పరిస్థితులు రాకూడదనే రాహుల్ తెగించి భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టారు.

దేశవ్యాప్తంగా పాదయాత్రకు శ్రీకారం చుట్టిన మొదటినేతగా రాహుల్ జనాలకు గుర్తుండిపోతారు. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు జవసత్వాలు నింపడంలో భాగంగానే పాదయాత్ర మొదలైంది. జనాలు కాంగ్రెస్ కు ఓట్లేయటానికి రెడీగానే ఉన్నా స్థానిక నేతల వల్ల అది కాంగ్రెస్‌కు రావడం లేదు. మరోవైపు ఎనిమిదిన్నరేళ్ళ పాలనలో నరేంద్రమోడీ అంటే జనాల్లో వ్యతిరేకత పెరిగిపోయినా జనాలకు ప్రత్యామ్నాయం కనబడటంలేదు. అందుకనే కేంద్రంలో కానీ ఆయా రాష్ట్రాల్లో కానీ జనాలు కాంగ్రెసేతర పార్టీలకు ముఖ్యంగా ప్రాంతీయపార్టీలకు పట్టంకడుతున్నది. ఈ పరిస్థితిని మార్చి జనాలందరినీ మళ్ళీ కాంగ్రెస్ వైపుకు తీసుకొచ్చేందుకే రాహుల్ పాదయాత్ర మొదలుపెట్టారు.

భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో నిర్వహించే పాదయాత్ర రూట్‌మ్యాప్ దాదాపు ఖరారైంది. చివరి నిమిషంలో అనివార్యమైన మార్పులు జరిగితే తప్ప యథాతథంగా కొనసాగే రూట్‌ను టీపీసీసీ విడుదల చేసింది. ఈ మ్యాప్ ప్రకారం అక్టోబర్ 24న రాహుల్ కర్ణాటకలోని రాయచూర్ నియోజకవర్గం నుంచి తెలంగాణలోని మక్తల్ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తారు. మక్తల్ నియోజక వర్గంలోని కృష్ణ మండలం గుడ వల్లూరు గ్రామం వద్ద ఆయన రాష్ట్రంలోకి వస్తారు.

అక్కడి నుంచి దేవరక్రద, మహబూబ్ నగర్, జడ్చర్ల, షాద్ నగర్, శంషాబాద్, ముత్తంగి, సంగారెడ్డి,జోగి పేట, శంకరంపేట, మద్నూరుల మీదుగా మహా రాష్ట్రలోని నాందేడ్‌కు వెళ్తారు. మొత్తం మీద 15 రోజుల పాటు 350 కిలోమీటర్ల మేర రాహుల్ తెలంగాణలో పాదయాత్ర చేస్తారని, రోజూ ఓ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా యాత్రలో పాల్గొంటారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

# జాతీయ రాజకీయాలపై దృష్టి...విపక్ష నేతలతో మీటింగ్‌లతో కేసీఆర్ బిజీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కే. చంద్రశేఖర్‌రావు ఇప్పుడు దేశ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పేందుకు ఉవ్విళ్ళూరుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ, మోదీపై విమర్శల బాణాన్ని కేసీఆర్ ఎక్కుపెడుతున్నారు. కేంద్రంలో బిజెపికి వ్యతిరేకంగా ఇతర పార్టీల నాయకులను ఒకే వేదికపై తీసుకువచ్చేందుకు గతంలో ఫెడరల్ ఫ్రంట్ పేరుతో చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో ఇప్పుడు తానే జాతీయ రాజకీయాల్లో పోటీపడేందుకు ముందుకు వస్తున్నారు. ఇందుకు అనుగుణంగా జాతీయ పార్టీని ఏర్పాటు చేసే దిశగా ఇప్పటికే పావులు కదిపినట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ క్రమంలోనే జేడీఎస్, శివసేన, సమాజ్‌వాదీ, ఆప్ సహా అనేక ఇతర పార్టీల నేతలతో చర్చించిన సీఎం కేసీఆర్.. తాజాగా ఇటీవల బీజేపీతో తెగతెంపులు చేసుకుని ఆర్జేడీతో దోస్తీ చేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్‌తో కూడా చర్చలు జరిపారు. ఆర్జేడీ ముఖ్యనేత, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్‌తో కూడా సీఎం కేసీఆర్ చర్చలు జరిపారు. ఇటీవల వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతు సంఘం నేతలతో చర్చలు జరిపిన కేసీఆర్.. వాళ్లు తనను జాతీయ రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారని పెద్దపల్లి బహిరంగ సభలో తెలియజేసిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ఆయన జై తెలంగాణతో పాటు జై భారత్ నినాదాన్ని అందుకున్నారు. ఏ సభ జరిగినా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. జాతీయ సమస్యలను ఎత్తి చూపుతున్నారు. ఆయన జాతీయ రాజకీయాలకు వెళ్తారని.. భారత రాష్ట్ర సమితి, తెలంగాణ రాష్ట్ర సమితి రూపుదిద్దుకుంటోందని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. త్వరలో ఎన్నికలు జరగనున్న మూడు రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారించనట్లు సమాచారం. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో పోటీపై కేసీఆర్ వ్యూహం రచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి తెలంగాణలోనే టీఆర్ఎస్ పార్టీ ఉన్నందున.. గుజరాత్,హిమాచల్, కర్నాటకలో ఇండిపెండెంట్ అభ్యర్థులను బరిలోకి దింపాలని యోచిస్తున్నారట. ఆయా రాష్ట్రాలకు చెందిన రైతుల సంఘాల నేతలను పోటీ చేయించి.. వారికి మద్దతుగా ప్రచారం చేయాలనుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీయే అధికారంలో ఉంది. ఆ రాష్ట్రాల్లో ఎలాంటి పథకాలు ఉన్నాయి? బీజేపీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు ఎలా ఉన్నాయి? కేంద్రంలో బీజేపీ వైఫల్యాను ఎండగడుతూ ఎన్నికల ప్రచారం చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారట. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా.. ఈ ఎన్నికల్లో ప్రచారం చేయనున్నారట. ఇటీవల 26 రాష్ట్రాలకు చెందిన రైతులు తెలంగాణలో పర్యటించారు. ప్రగతి భవన్‌లో రెండు రోజుల పాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్, మోటార్లకు మీటర్లను వ్యతిరేకించడం, సాగునీటి సౌకర్యం, గ్రామాల్లో కల్లాల నిర్మాణం, రైతు వేదికలు తదితరాల గురించి అధికారులు వారికి వివరించారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని.. దేశవ్యాప్తంగా అమలు చేస్తే బాగుటుందని రైతు సంఘాల నేతలు అభిప్రాయపడినట్లు సీఎం కేసీఆర్ చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పాలిత రాష్ట్రాల ఎన్నికల్లో కమలం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు.













## బిజెపిపై పెరిగిన విమర్శల ఘాటు

తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తన ఎజెండా ప్రకారం ముందుకు వెళుతున్నారు. రోజురోజుకు ఆయన బీజేపీపై విమర్శల ఘాటు పెంచుతున్నారు. తాజాగా ఆయన జాతీయ రాజకీయాలలోకి వెళ్లడం ఖాయమని చెప్పారు. అంతేకాక కేంద్రంలో బీజేపీయేతర ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో తమ ప్రభుత్వం వచ్చాక దేశం అంతటా రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ఆయన ప్రకటించారు. యథాప్రకారం బీజేపీపైన, ప్రధాని మోదీపైన విమర్శలు సాగిస్తూ, కేంద్రంలో ప్రభుత్వం మారవలసిన అవశ్యకతను వివరిస్తున్నారు. తెలంగాణలో ఆయా సభలలో ప్రసంగించడం, దేశ వ్యాప్తంగా ఉన్న రైతు నేతలతో సంప్రదింపులు, దేశంలోని ఇతర ప్రముఖులను కలవడం వంటివి చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీ కావాలా అంటూ పంటలా? మంటలా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. దేశవ్యాప్త అటెన్షన్ పొందడం ఒక ఎత్తు అయితే, వచ్చే ఏడాది జరగబోయే శాసనసభ ఎన్నికలలో విజయం సాధించడానికి కూడా ఈ ఎత్తుగడలన్నీ ఉపయోగపడతాయని ఆయన భావిస్తున్నారని అనుకోవచ్చు. ఈ క్రమంలో ప్రధాని అభ్యర్థిగా పోటీలో ఉన్నారంటే సహజంగానే ఇమేజీ పెరుగుతుంది.

# తిరుమలలో ఘనంగా అనంత పద్మనాభ వ్రతం



తిరుమలలో అనంత పద్మనాభ వ్రతాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్థశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీసుదర్శన చక్రత్తాళ్వారులను ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్ళి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రస్నానాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉంది. అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభ స్వామికి అంతే వైశిష్ట్యం ఉన్నది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశ వ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్య క్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో ఈ రోజు అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రత్తాళ్వారులకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో విజీవో బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌ను ఉపయోగించండి...మంత్రి రోజా

క్రీడలకు సంబంధించి పలు ప్రయోజనాలు అందివ్వనున్న జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్‌నుక్రీడాకారులు సద్వినియోగం ఉపయోగించాలని ఏపీ క్రీడలు, యువజన సర్వీసు శాఖల మంత్రి ఆర్‌కే రోజా కోరారు. ఏపీ సచివాలయంలో శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డితోపాటు పలువురు క్రీడా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి రోజా జగనన్న స్పోర్ట్స్ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు.రాష్ట్రంలోని క్రీడాకారులకు అండగా ఉంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ ను తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహంగా ఉంటుందని తెలిపారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేసి రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ, ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీమోహన్, శాప్ ఎండీ ప్రభాకర్‌రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# ఖైరతాబాద్ మహా గణనాథుడు..

భాగ్యనగరంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా ముగిశాయి. నవరాత్రులపాటు ఆబాలగోపాలాన్ని ఉర్రూతలూగించిన గణనాథుడు అనంతచతుర్దశి పర్వదినాన గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. భక్తజనులు జయజయధ్వానాలు పలుకుతుండగా విఘ్నేశ్వరుడు ఊరేగుతూ మంగళనీరాజనాలు అందుకున్నాడు. బొజ్జగణపయ్యకు లక్షలాదిమంది భక్తులు దారిపొడవునా భజనలు చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించి సాగనంపారు. ఖైరతాబాద్‌లో తొలిసారిగా ప్రతిష్ఠించిన 50 అడుగుల భారీ మట్టి విగ్రహాన్ని చూసేందుకు లక్షలాదిమంది తరలివచ్చారు. దాదాపు 70 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పుతో ఉన్న 26 టైర్ల టస్కర్ వాహనంతో చివరిరోజున నిమజ్జనానికి మహాగణపతిని తరలించారు. 70 టన్నుల బరువుతో త్రిశక్తి మహాగాయత్రి, షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి సమేతంగా కొలువుదీరిన ఖైరతాబాద్ పంచముఖ మహాగణపతి శోభాయాత్రను తిలకించేందుకు వేలాదిమంది హుస్సేన్‌సాగర్‌కు తరలివచ్చారు.



**మహా సిటీ**

**RNI APTEL/2010/34498**

Voume:12 September : 2022 Issue: 4

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com


Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# మునుగోడు ఉపఎన్నిక... కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి

తెలంగాణలో మునుగోడు ఉపఎన్నిక అన్నీ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ నేపథ్యంలో మళ్ళీ ఇక్కడ తమ అభ్యర్థినే గెలిపించుకోవాలని కాంగ్రెస్ అన్నీ విధాలుగా ప్రయత్నాలను చేస్తోంది. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతిని ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ సైతం అధికారంగా ప్రకటన విడుదల చేసింది. అయితే.. రాజగోపాల్ రెడ్డి ఆర్థిక బలాన్ని తట్టుకునేలా వ్యాపారవేత్త చల్లమల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వనుందన్న ప్రచారం కొన్నాళ్లుగా జోరుగా సాగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతిని తమ అభ్యర్థిగా ప్రకటించింది. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల సీన్ రిపీట్ అవుతుందన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ స్రవంతిని తన అభ్యర్థిగా ప్రకటించి నట్లు తెలుస్తోంది. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలోనూ.. అప్పటి వరకు నియోజకవర్గంలో పని చేసిన నేతలను పక్కనబెట్టి ఆఖరి నిమిషంలో టీఆర్ఎస్ నుంచి వచ్చిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం వల్ల ఆ ఎన్నికల్లో ఆయన మూడో స్థానానికే పరిమితం అయ్యారు. డిపాజిట్ కూడా కోల్పోయి పార్టీకి అప్రదిష్టను మిగిల్చారు. కొత్త అభ్యర్థి కావడంతో ఈ పరిస్థితి తలెత్తిందన్న వాదన అక్కడి శ్రేణుల నుంచి వ్యక్తం అయ్యింది. అలాగే హుజూరా బాద్ ఉప



ఎన్నికల సమయంలోనూ విద్యార్థి నేతగా ఉన్న బల్మూర్ వెంకట్ ను బరిలోకి దించి కాంగ్రెస్ ఓటమిని ఎదురుచూసింది. ఈ నేపథ్యంలో ప్రయోగాలకు పోకుండా ఈ నియోజకవర్గానికి దాదాపు ఐదు సార్లు ప్రాతినిధ్యం వహించిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు స్రవంతిని బరిలోకి దించింది. ఆమె గతంలో పొత్తుల నేపథ్యంలో టికెట్ దక్కక పోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచింది. 2018లో టికెట్ దక్కకున్నా పార్టీ మారకుండా కాంగ్రెస్ లోనే కొనసాగారు. స్రవంతి కుటుంబానికి ఉన్న ఇమేజ్ తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. అయితే.. ఈ వ్యూహం కాంగ్రెస్ పార్టీకి ఎంత మేరకు కలిసివస్తుందనేది తెలియాలంటే ఉప ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

మరోవైపు కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాషాయ కండువా కప్పుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.





## పుల్లెల గోపీచంద్ తో ఆంధ్ర కళా వేదిక, ఖతార్ సభ్యుల మీట్ అండ్ గ్రీట్

ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, అర్జున పురస్కార గ్రహీత, ద్రోణాచార్య పురస్కార గ్రహీత, భారతదేశ 3వ అత్యున్నత పౌర పురస్కారం "పద్మ భూషణ్" పురస్కార గ్రహీత మరియు భారత జాతీయ బ్యాడ్మింటన్ జట్టుకు ప్రధాన కోచ్ అయినటువంటి శ్రీ పుల్లెల గోపీచంద్ గారిని ఆంధ్ర కళా వేదిక ఖతార్ కార్యవర్గ సభ్యులు దోహా లోని ఆల్ అరబి స్పోర్ట్ క్లబ్ లో ఇతర తెలుగు సంఘాల కార్యవర్గ సభ్యులు కలిశారు.



తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఇండియానా (TAI) ఆద్వర్యంలో Throwball and Chess పాల్గొన్న క్రీడాకారులు



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (TANA) క్రికెట్ కప్ విజేత BINDAAZ BOYS NC

# తానా మహిళల త్రోబాల్ పోటీలు...



తానా జాతీయ స్థాయి మహిళా త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో చార్లెట్ నగరంలోని స్పోర్ట్స్ కనెక్షన్ ఇండోర్ కాంప్లెక్స్ లో విజయవంతంగా జరిగింది. రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహభరితంగా జరిగిన ఈ పోటీలలో 10 జట్లు పాల్గొన్నాయి. దాదాపు 130మందికిపైగా మహిళలు పాల్గొన్న ఈ టోర్నమెంట్కు ప్రధానస్పాన్సర్గా అవాన్స ఐటీ సొల్యూషన్స్ కంపెనీ వ్యవహరించింది. సెప్టెంబర్ 3 శనివారం రోజున లీగ్ మ్యాచ్ లు జరిగాయి. ఛాంపియన్షిప్ రెండవ రోజు సెప్టెంబర్ 4 ఆదివారం రోజున క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్ మరియు ఫైనల్స్ పోటీలను నిర్వహించారు. సుమారు 400 మంది ప్రేక్షకుల మధ్య జరిగిన పోటాపోటీ ఆటలో చార్లెట్ స్పోర్టీ దివాస్ జట్టు తానా మహిళల త్రోబాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని దక్కించుకుని విజేతగా నిలిచింది. అలాగే డెట్రాయిట్ ఛాంప్స్ జట్టు రన్నర్స్ గా, రిచ్మండ్ వర్జీనియా నుంచి పాల్గొన్న ఆర్.వి.ఏ సర్వైవర్స్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి.

ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహణలో మను ఆలపాటి – గొంది, వసంత కావూరిల పాత్ర మరువరానిది. ప్లానింగ్ మీటింగ్స్ లో పాల్గొంటూ పక్కా ప్రణాళికతో రెండు రోజులపాటు తమ పూర్తి సమయాన్ని వెచ్చించడమే కాకుండా మూడు కోర్టుల్లో క్రీడాకారిణులందరితో చక్కగా సమన్వయం చేసుకుంటూ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేశారు. భోజనాలు తదితర లాజిస్టిక్స్ విషయంలో మాధురి ఏలూరి, దీప్తి నన్నపనేని, మంజరి అన్నే, విజయ నెల్లి, రమేష్ ముకుల్లా, రంగనాథ్ వీరమాచనేని, సాయి కిలారు, శరత్ రావి మరియు రమణ అన్నే తోడ్పాటు అందించారు. పలువురు పిల్లలు సైతం తాము కూడా సహాయం చేస్తామంటూ ముందుకు రావడమే కాకుండా మున్ముందు నిర్వహించే టోర్నీలకు కూడా తమను ఇన్వాల్వ్ చెయ్యమని కోరడం చూస్తే నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ ని తానాలో భాగస్వామ్యులను చేయడంలో విజయం సాధించినట్లు కనిపించింది.

మహిళా త్రోబాల్ ఛాంపియన్షిప్ ని తానా క్రీడా కార్యదర్శి శశాంక్ యార్లగడ్డ అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి మరియు పటిష్టమైన స్థానిక తానా జట్టుతో సమన్వయం చేసుకుంటూ గట్టి ప్రణాళికతో క్రీడాకారిణుల నుంచి ఎక్కడా ఒక్క మాట కూడా రాకుండా నిర్వహించడంలో విజయం సాధించారు.

బహుమతి ప్రదానోత్సవంలో అవాన్స ఐటీ సోలుషన్స్ అధినేత, తానా కమ్యూనిటీ సేవల కోర్డినేటర్ రాజా కాసుకుర్తి స్పాన్సర్ చేసిన ప్రైజ్ మనీలో ఛాంపియన్షిప్ విజేత స్పోర్టీ దివాస్ జట్టుకి రెండు వేల డాలర్లు, రన్నర్స్ డెట్రాయిట్ ఛాంప్స్ జట్టుకి వెయ్యి డాలర్లు మరియు మూడవ స్థానంలో నిలిచిన ఆర్.వి.ఏ సర్వైవర్స్ జట్టుకి రెండు వందల యాభై డాలర్లతోపాటు ట్రోఫీలను కూడా రాజా కసుకుర్తి, ఇతర తానా నాయకుల చేతుల మీదుగా అందించారు.



# టెక్సాస్‌లో నాట్స్ వాలీబాల్ టోర్నమెంట్



అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టే ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా టెక్సాస్‌లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించింది. నాట్స్ డాలస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ 12వ ఎడిషన్ వాలీబాల్ టోర్నమెంట్‌లో దాదాపు 35 టీంలు పాల్గొనేందుకు ముందుకు వేస్తే అందులో 28 టీం లకు ఈ టోర్నమెంట్‌లో ఆడే అవకాశం లభించింది. టెక్సాస్‌లోని గ్రేప్‌వైన్, ఫీల్డ్ హౌస్ వేదికగా ఈ టోర్నమెంట్ జరిగింది. నాట్స్ ప్రో కప్, నాట్స్ అడ్వాన్స్‌డ్ కప్ ఇలా రెండు విభాగాలుగా వాలీబాల్ పోటీలు జరిగాయి. ఇందులో వాలీ వాల్వ్ జట్టు నాట్స్ ప్రో కప్‌ను సొంతం చేసుకుంది. గ్రావిటీ విన్స్ టీం రన్నరప్‌గా నిలిచింది. నాట్స్ అడ్వాన్స్‌డ్ కప్‌ను వీవీఎస్1 టీం సొంతం చేసుకుంది. వికింగ్స్ టీం రన్నరప్‌గా నిలిచింది. నాట్స్ డాలస్ క్రీడా విభాగం, నాట్స్ సభ్యులు ఈ టోర్నమెంట్ విజయవంతం కోసం ముందు నుంచి భారీ కసరత్తు చేశారు. నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి, సత్య శ్రీరామినేని, గౌతం కసిరెడ్డి, రాజేంద్ర మాదల, జ్యోతి వనం, విజయ్ బల్ల, శ్రీధర్ విన్నమూరి, పార్థ బొత్స, సురేంద్ర ధూళిపాళ్ల, శ్రీధర్ నేలమడుగుల, ప్రసాద్ డీవీ, రవీంద్ర చిట్టూరి, రవీంద్ర చుండూరు, డెన్నీస్ సురేంద్రతో పాటు ఇతర డాలస్ సభ్యులంతా ఈ టోర్నమెంట్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ గౌతం కసిరెడ్డి, కో ఛైర్మన్ విజయ్ బల్ల, ఇతర స్పోర్ట్స్ కమిటీ సభ్యులు ఈ టోర్నమెంట్ దిగ్విజయంగా నడిపించినందుకు నాట్స్ ఛైర్ విమెన్ అరుణ గంటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సాగునీటి శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా విచ్చేసి ఆటగాళ్లను ప్రోత్సాహించేలా మాట్లాడారు. తెలుగువారిలో క్రీడా స్ఫూర్తి ఎంత ఉందనేది ఇలాంటి టోర్నమెంట్లే రుజువు చేస్తున్నాయన్నారు. దేవినేని ఉమాకు నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# డెలావేర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ నటుడు మాజీ సీఎం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను డెలావేర్‌లో ఎన్ఆర్ఐ తెదేపా యూఎస్ఏ ఆధ్వర్యంలో పార్టీ నేతలు హరీశ్ కోయ, లక్ష్మణ్ పర్వతనేని పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నేతలు నివాళులర్పించారు. అనంతరం ఎన్ఆర్ఐ తెదేపా నేత సత్యా అట్లూరి స్వాగతోపన్యాసం చేశారు. తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్ దగ్గర ఎన్టీఆర్ నిర్వహించిన ర్యాలీని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.

హరీశ్ కోయ మాట్లాడుతూ దేవినేని ఉమతో తనకున్న అనుబంధాన్ని, నీటి పారుదల శాఖకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

దేవినేని ఉమ మాట్లాడుతూ ఏపీలో నెలకొన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి సీఎం జగన్ దుర్మార్గ పాలనను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అరాచక పాలనను కలిసికట్టుగా ఎదుర్కొని రానున్న ఎన్నికల్లో వైకాపాకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. డెలావేర్ సీనియర్ నేత వెలువోలు శ్యాంబాబు మాట్లాడుతూ మళ్లీ తెదేపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.డెలావేర్ ఎన్ఆర్ఐ తెదేపా తరపున సత్యా పొన్నగంటి మాట్లాడుతూ "జల మూల మిదం జగత్" అనే సూత్రాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మి పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులతో పాటు మైలవరం నియోజకవర్గానికి సంజీవని లాంటి చింతలపూడి ప్రాజెక్టులను చంద్రబాబు ఆలోచనలతో దేవినేని ఉమ ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. సుధాకర్ తురగా మాట్లాడుతూ బూత్‌లెవల్లో ఓట్ల వెరిఫికేషన్ మొదలుపెట్టిన మొదటి నేత దేవినేని ఉమ అని.. ఆయన స్ఫూర్తితో తెదేపా అభ్యర్థులు, నేతలు ప్రతి నియోజకవర్గంలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ ఆలూరు, విశ్వనాథ్ కోగంటి, లక్ష్మీకాంతం కోయ, చందు ఆరె, కిశోర్ కాకులకుంట్లతో పాటు పెన్సిల్వేనియా ఎన్ఆర్ఐ తెదేపా నేతలు పొట్లూరి రవి, సునీల్ కోగంటి తదితరులు పాల్గొన్నారు.

# బోస్టన్‌లో దేవినేని ఉమకు ఘనస్వాగతం



అమెరికా పర్యటనలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వర రావు బోస్టన్ వెళ్లారు. ఎన్నారై టీడీపీ బోస్టన్ విభాగం ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరై అభిమానులు, సానుభూతిపరులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమానికి 150 మందికి పైగా టీడీపి అభిమానులు విచ్చేసి అన్న ఎన్టీఆర్, విజనరీ లీడర్ చంద్రబాబు, కృషీవలుడు ఉమపై తమ అచంచలమైన అభిమానాన్ని చాటారు.

ఆంధ్ర అభివృద్ధి కోసం ఐదు సంవత్సరాల పాటు అవిశ్రాంతిగా తెలుగు దేశం ప్రభుత్వం చేసిన కృషిని సభ్యులకు మాజీ మంత్రి వివరించారు. ఎన్నారైలు కూడా తమ నియోజకవర్గాలలో బూత్ లెవెలో ఓటర్ వెరిఫికేషన్ చేయంచాలని, స్వింగ్ ఓటర్లను ప్రభావితం చేసేలా ఇప్పటి నుంచే క్రమపద్ధతిలో కార్యాచరణ చెయ్యాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఎన్నారైటీడీపీ.కామ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ.. వారం వారం పోలవరం అంటూ ఆంధ్రాలోని ప్రతి సీమకు నీరు అందించాలని పట్టుబట్టి పట్టి సీమను పూర్తి చేసి, పోలవరం పూర్తికై పరుగులు పెట్టించిన ఆంధ్రా భగీరథుడు దేవినేని ఉమామహేశ్వరావు అని కొనియాడారు. దేవినేని సన్మానించాలని తమ్ముళ్లు సంకల్పించారు. అయితే, ఆయన నాకు కాదు ఇక్కడకు విచ్చేసిన 83 సంవత్సరాల పెద్దమ్మను మనం సన్మానించాలని అందరిని దగ్గరికి పిలిచి ఒక అమ్మను గౌరవ సత్కారం చేశారు.

## ఆస్ట్రేలియా, మెల్బోర్న్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరం మోనాష్ యూనివర్సిటీ తెలుగు విద్యార్థి సంఘం ఎఐ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకను సెప్టెంబర్ 3న అంగరంగ వైభవంగా జరిపారు. ముందుగా వినాయకుడికి పూజ చేసి హారతి ఇచ్చిన అనంతరం భారీగా పాల్గొన్న భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులను అలరించడం కోసం ఏర్పాటు చేసినా భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఢోల్ బృందం చేసిన డప్పు వాయుధాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొందరూ యువతీ యువకులు పాల్గొని పలు పాటలు నృత్యం ఆడారు. ఈ పండుగలో తెలుగు వారే కాకుండా పలు రాష్ట్రాల భారతీయులు విశేష సంఖ్యలో పాల్గొని పండుగ సంబుర వాతావరణాన్ని నెలకొలిపారు. ఈ వేడుకలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు పలువురు స్థానిక పార్లమెంట్ సభ్యులు పాల్గొని వినాయకుడిని దర్శించుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు సాంస్కృతిక వైభవంతో పాటు ఇక్కడ ప్రజల ఐక్యతను చాటి చెప్పేలా ఇంత పెద్ద స్థాయిలో వేడుకను నిర్వహించిన విద్యార్థి సంఘం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. చివరగా నిర్వహించిన లడ్డు ల వేలం పాట లో భక్తులు పోటీగా పాల్గొన్నారు.మొత్తం మూడు లడ్డులకు వేలంపాట నిర్వహించగా లక్షల్లో లడ్డులను సొంతం చేసుకున్నారు.

## టిడిపి విజయానికి కృషి చేయండి...



ఫిలడెల్ఫియాలో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమను ఘనంగా సత్కరించారు. పార్టీ ఆవిర్భావం నుండి నిస్వార్ధంగా సేవలందిస్తున్న దేవినేని ఉమా లాంటి సీనియర్ నాయకులు తెలుగు దేశం పార్టీకి వెన్నెముక లాంటివారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడి నాయకత్వంలో పార్టీకి పునర్వైభవం కోసం కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. దేవినేని ఉమా మాట్లాడుతూ ప్రవాసాంధ్రులంతా మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చెయ్యాలని పట్టాలు తప్పిన ప్రగతి చక్రాలని మళ్ళీ గాడిలో పెట్టి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. తెలుగు చలన చిత్ర రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొంది తెలుగు జాతి ఆత్మగౌరవమే నినాదంగా తెలుగుదేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాలకు ఎన్టీఆర్ దశ, దిశ నిర్దేశం చేసారని దేవినేని ఉమా తెలిపారు. నందమూరి అభిమానులుగా ఎన్టీఆర్ ఆశయసిద్ధికి నిరంతరం కృషి చెయ్యాల్సిన బాధ్యతని గుర్తు చేశారు. ఎన్టీఆర్, చంద్ర బాబు నాయుడు స్ఫూర్తిగా అమెరికా రాజకీయాల్లో కూడా తెలుగువారు రాణించే రోజులు రానున్నాయని దేవినేని పేర్కొన్నారు.

## చికాగోలో ఘనంగా 'ఎన్టీఆర్ శతజయంతి'



చికాగోలో తెలుగుదేశం పార్టీ ఎన్.ఆర్.ఐ యుఎస్ఎ విభాగం ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా నాలుగో మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నార్తై టీడిపి యుఎస్ఎ కో ఆర్డినేటర్ జయరాం కోమటి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే పెద్దఎత్తున దాడులకు దిగుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే పరిస్థితి నెలకొంది. పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ, సమాజాన్ని జగన్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కుల, మత, ప్రాంతాల పరంగా విభజించి పాలిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులపై ఉందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమాన్ని చికాగో టీడీపీ సీనియర్ నాయకులు హేమ కానూరు సమన్వయ పరచగా, సిటీ టీడీపీ నాయకులు రవి కాకర, హను చెరుకూరి, హరీష్ జమ్ముల, చిరంజీవి గళ్ళ, కృష్ణ మోహన్, శ్రీనివాస్ పెదమల్లు, శ్రీ హరి కట్టా, ప్రవీణ్ వేములపల్లి, మదన్ పాములపాటి, మహేష్ కాకరాల, వినోజ్ చనుమోలు, లక్ష్మణ్ తదితర నాయకులు కార్యక్రమం విజయవంతం అవ్వడంలో సహకరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అభిమానులు రామ కోటేశ్వర రావు కాట్రగడ్డ, శ్రీలత గరికిపాటి, చాందిని దువ్వూరి, వాసవి చక్క, దేవి ప్రసాద్ పొట్లూరి, యుగంధర్ నగేష్ కాంద్రేగుల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ అభిమానులందరికి పేరు పేరున జయరాం కోమటి కృతజ్ఞతలు తెలియజేసారు.

## తెలుగు అసోసియేషన్ అఫ్ లండన్ (TAL)

### తెలుగు భాషా దినోత్సవము - 29ఆగష్టు 2022

శ్రీ గిడుగు రామ్మూర్తి గారి 159వ జన్మదినోత్సవం సందర్భంగా, తెలుగు అసోసియేషన్ అఫ్ లండన్ (తాల్) వారు ఘనంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవము.

ముఖ్య అతిధి: గౌరవనీయులు భారత మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్యానాయుడు గారు



# బ్రిటన్ రాణి మృతి...రాజుగా ఛార్లెస్





బ్రిటన్‌ను సుదీర్ఘకాలం, 70 ఏళ్లకు పైగా పాలించి ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షిగా నిలిచిన రాణి ఎలిజబెత్ 2(96) మరణించారు. వేసవి విరామం కోసం స్కాట్లాండ్‌లోని బల్మోరల్ కోటలో ఉన్న రాణి మరణించినట్లు బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది. 1952లో 25 ఏళ్లకే బ్రిటన్ రాణి కిరీటం ధరించిన ఎలిజబెత్ అత్యధిక కాలం రాణిగా కొనసాగారు. ఆమె ఆరోగ్యం గత ఏడాది అక్టోబర్ నుంచి క్షీణిస్తూ వస్తోంది. వయో సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దైనందిన కార్యకలాపాలను సరిగ్గా నిర్వహించలేకపోతున్నారు. ప్రయాణాలను బాగా తగ్గించుకున్నారు. బ్రిటన్ ప్రధానిగా లిజ్ ట్రస్ నియామకాన్ని కూడా ఆమె ఇటీవల బల్మోరల్ నుంచే చేపట్టారు. ఎలిజబెత్-2 మరణంతో ఆమె కుమారుడు ప్రిన్స్ చార్లెస్ బ్రిటన్ రాజుగా, 14 కామన్వెల్త్ దేశాల అధినేతగా సంతాప కార్యక్రమాలను నిర్వహిస్తారు.

బ్రిటన్ ను సుదీర్ఘ కాలం పాలించిన రాణి ఎలిజబెత్-2 మరణించడంతో ఇప్పుడు యూకే ఇక రాజు పాలనలోకి వెళ్లనుంది. ఎలిజబెత్2 పెద్ద కుమారుడు చార్లెస్ (73) బ్రిటన్‌కు కొత్త రాజుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన కింగ్ చార్లెస్-3గా వ్యవహరించనున్నారు. బ్రిటన్ రాజకుటుంబ నియమాల ప్రకారం.. దేశాధినేత మరణిస్తే వారి మొదటి వారసుడు/వారసురాలు రాజు/రాణిగా మారిపోతారు. అధికారికంగా పట్టాభిషేకం, లాంఛనాలకు కొన్ని నెలల సమయం పడుతుంది. అయితే, రాజు/రాణి మరణించిన 24 గంటల్లోపే కొత్త అధినేత పేరును లండన్ లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్ నుంచి యాక్సెషన్ కౌన్సిల్ అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత కొత్త రాజుకు బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు విధేయత ప్రకటిస్తారు. కొత్త రాజు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బ్రిటన్ లో బహిరంగంగా ప్రకటన చేస్తారు. వేల్స్ కు గతంలో యువ రాజుగా వ్యవహరించిన చార్లెస్ ఇప్పుడు బ్రిటన్ కు అధినేతగా వ్యవహరిస్తారు. ఇకపై 14 కామన్వెల్త్ దేశాలకు రాజుగా కూడా ఉంటారు. చార్లెస్ 1948 నవంబరు 14న బకింగ్‌హామ్ ప్యాలెస్ లో జన్మించారు. ఎలిజబెత్-2 నలుగురు పిల్లల్లో ఆయనే పెద్దవారు. చార్లెస్ 1981లో డయానాను వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు విలియమ్, హ్యారీ ఉన్నారు. అయితే, 1992లో చార్లెస్ -డయానా దంపతులు విడిపోయారు. 1997లో జరిగిన రోడ్డు ప్రమాదంలో డయానా మృతి చెందారు. ఈ విషయంలో చార్లెస్ విమర్శలను ఎదుర్కొన్నారు. 2005లో 56 ఏళ్ల వయసులో చార్లెస్.. కెమెల్లా పార్కర్‌ను రెండో వివాహం చేసుకున్నారు.

---

# భారతీయ విద్యార్థులకు 82వేలకుపైగా యుఎస్ వీసాల జారీ




భారతదేశంలోని యుఎస్ఎ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2022లో ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 82000 స్టూడెంట్ వీసాలను జారీ చేశారు. ఇది ఇతర దేశాల కంటే ఎక్కువ అని యుఎస్ఎ మిషన్ పేర్కొంది. గత వేసవి కాలం మే నుండి ఆగస్టు వరకు న్యూఢిల్లీ చెన్నై హైదరాబాద్ కోల్‌కత్తా మరియు ముంబైలోని అమెరికా ఇమ్మిగ్రేషన్ కార్యాలయాలు వీలైనంత ఎక్కువ మంది అర్హత కలిగిన విద్యార్థుల దరఖాస్తు లను ప్రాసెస్ చేశాయి. 'అత్యధిక భారతీయ కుటుంబాలు ఉన్నత విద్య కోసం ఎక్కువగా కోరుకునే దేశం యునైటెడ్ స్టేట్స్ అని ఇది చూపిస్తోంది.

అంతర్జాతీయ భాగస్వామ్యాలను కొనసాగించడానికి. పెంపొందించడానికి ప్రస్తుత భవిష్యత్తు ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సమిష్టిగా పని చేయడా నికి అమెరికన్ సహచరులతో జీవితకాల సంబంధాలను ఏర్పరచుకోవడం ద్వారా భారతీయ విద్యార్థులు మన రెండు దేశాలకు చేసిన ముఖ్యమైన సహకారాన్ని కూడా ఇది హైలైట్ చేస్తుంది "అని యుఎస్ ఛార్జ్ డి ఎఫైర్స్ ప్యాట్రిసియా లాసినా ఒక ప్రకటనలో తెలిపారు. కాన్సులర్ వ్యవహారాల మంత్రి కౌన్సెలర్ డాన్ హెఫ్లిన్ మాట్లాడుతూ "భారత విద్యార్థులు అత్యున్నత స్థాయి విద్యను అభ్యసించడంలో మా వంతు సహాయాన్ని అందించినందుకు మేము సంతోషిస్తున్నాము. అమెరికా ప్రభుత్వం నిర్ణయంతో చాలా మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. అంతర్జాతీయ విద్యార్థుల చలనశీలత అమెరికాకు ఎక్కువగా ఉందని.. భారతదేశ విద్యార్థుల సహకారం మరువలేనిదన్నారు. ఈ సంవత్సరం విద్యార్థుల బృందానికి వారి చదువులు బాగుండాలని కోరుకుంటున్నాను!" అని తెలిపారు.

కోవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా స్వాగతం పలుకుతోంది. 2020లో అమెరికా ప్రభుత్వం మరియు అమెరికా ఉన్నత విద్యా సంస్థలు అంతర్జాతీయ విద్యార్థులను వ్యక్తిగతంగా ఆన్లైన్లో.. హైబ్రిడ్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షితంగా స్వాగతించే చర్యలను అమలు చేశాయి. అంతర్జాతీయ విద్యార్థులకు అవకాశాలు. వనరులు పటిష్టంగా ఉన్నాయని హామీ ఇచ్చాయి. అందుకే అమెరికాకు భారతీయుల వలస కొనసాగుతోంది. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారిలో భారతీయులు 20 శాతం మంది ఉన్నారు. 2020-21 విద్యా సంవత్సరంలోనే దాదాపు 1.7 లక్షల మంది ఇండియా నుంచి అమెరికా చేరుకున్నారని ఓపెన్ డోర్స్ నివేదిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత, విద్యార్థులు తిరిగి యూనివర్సిటీలకు చేరుకోవడం సంతోషానిస్తున్నదని పాట్రిసియా లాసినా చెప్పారు.

# బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్ ట్రస్... మంత్రివర్గంలో భారత సంతతికి పెద్దపీట

బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్ ట్రస్ (47) బాధ్యతలు చేపట్టారు. నూతన ప్రధాని లిజ్ ట్రస్ బ్రిటన్ చరిత్రలోనే తొలిసారిగా విభిన్నమైన కేబినెట్‌ను ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కీలక శాఖల బాధ్యతలను మైనార్టీ వర్గాలకే కేటాయించారు ట్రస్. దీంతో తొలిసారి శ్వేత జాతీయులు కీలక హోదాలో లేకుండా బ్రిటన్ కేబినెట్ ఏర్పాటు జరిగింది. ట్రస్ మంత్రివర్గంలో భారత సంతతికి చెందిన సుయెల్లా బ్రవర్మన్‌కు హోంమంత్రిగా అవకాశం దక్కింది. ఆగ్రాలో పుట్టిన మరో భారత సంతతి వ్యక్తి అలోక్ శర్మకు కూడా చోటు లభించింది. భారత్, శ్రీలంక మూలాలున్న రణిల్ జయవర్దనాకు పర్యావరణ మంత్రిగా స్థానం దక్కింది.

బ్రిటన్‌లో తొలి మహిళా లార్డ్ ఛాన్సలర్ లిజ్ ట్రస్ పేరు తెచ్చుకున్నారు. అలాగే రెండో మహిళా విదేశాంగ మంత్రిగా, థాచర్, థెరెసా మే తర్వాత ఆ దేశానికి ముచ్చటగా మూడో మహిళా ప్రధానిగా ఆమె రికార్డు సృష్టించారు. అధికార కన్జర్వేటివ్ పార్టీ నాయకత్వ మార్పులో భాగంగా బోరిస్ జాన్సన్‌కు వారసురాలిగా ఎన్నికైన 47 ఏళ్ల లిజ్ ట్రస్‌కు ఘనతలు చాలానే ఉన్నాయి. క్వీన్ ఎలిజబెత్2ను లాంఛనంగా కలిసి, 96 ఏళ్ల రాణిగారి సాంప్రదాయిక నియామకంతో బ్రిటన్ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లిజ్ ఇప్పుడు ఆ ఘనతలు నిలబెట్టుకోవడానికి శ్రమించనున్నారు. వరుస వివాదాలతో రెండు నెలల క్రితం జాన్సన్ బ్రిటీష్ ప్రధానిగా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించినప్పటి నుంచి లిజ్ ప్రయాణం మలుపు తిరిగింది. జాన్సన్ హయాంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన ఆమె మాజీ ఆర్థిక మంత్రి రిషీ సునాక్‌ను అధిగమించి, పీఠం దక్కించుకున్నారు.



## పిల్లల తెలివికి పదును పెట్టిన
# తానా బాలోత్సవం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో జరిగిన బాలోత్సవం-2022 అంగరంగ వైభవంగా జరిగింది. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు నేతృత్వంలో శిరీష తునుగుంట్ల సారథ్యంలో బాలోత్సవం చైర్మన్ దీపిక సమ్మెట, బాలోత్సవం కో-చైర్ శ్రీనివాస్ ఉప్పు, సాయి బొల్లినేని, నాగ పచ్చమర్తి, వెంకట్ మీసాల, దిలీప్ ముసునూరు, హనుమత చెరుకూరి, సునీల్ కొల్లురు, వంశీ వాసిరెడ్డి, సుమంత్ రామిశెట్టి, రాజా కసుకుర్తి, రామ్ తోట, శ్రీనివాస్ ఉయ్యూరు, సిరి కొంపల్లి, పద్మ భోగవల్లి, శ్రీనివాస్ గోగినేని, కిశోర్ యర్లగడ్డ, ప్రదీప్ గద్దం, మాధురి ఏలూరి, పద్మజ బేవర, రత్న గుమ్మడి, సతీష్ కొమ్మన, సౌజన్య పొట్టి, లక్ష్మీ కందిమల్ల, శిరీష కొంపల్లి, రవి వడ్లమూడి నెల రోజుల పాటు కష్టపడి ఈ ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పిల్లల్ని వారి వయసును బట్టి 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు, 11 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వరకు రెండు గ్రూపులుగా విభజించారు. సంగీతం(శాస్త్రీయం - సినిమా), నృత్యం (శాస్త్రీయం మరియు సినిమా), పద్య పఠనం, పబ్లిక్ స్పీచ్, ఫ్యాన్సీ డ్రెస్, రూబెక్ క్యూబ్ మొదలైన అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అమెరికాలోని వందలాది బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఘనంగా వినాయక పూజలు

'సింగపూర్ తెలుగు సమాజం' ఆధ్వర్యంలో సింగపూర్‌లోని తెలుగువారు వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పీజీపీ హాల్‌లో వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన గణనాథుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పూజలో భాగంగా వేదపండితులు గణేశుని గొప్పతనం గురించి వివరించారు. సుమారు 100 మంది బాలబాలికలు బాల గణపతి పూజలో పాల్గొన్నారు. 'సింగపూర్ తెలుగు సమాజం' అధ్యక్షుడు కోటిరెడ్డి మాట్లాడుతూ పూజలో పాల్గొన్న పిల్లలందరికీ ప్రత్యేకంగా మట్టితో చేసిన బాల గణపతి విగ్రహాన్ని అందించామని, గణపతి పూజకు హాజరైన సుమారు 500 మందికి 21 రకాల పత్రిని ఉచితంగా అందజేశామన్నారు. కార్యక్రమ నిర్వాహకులు రవి సోమా మాట్లాడుతూ.. అందరి మంచి కోసం నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంతోమంది సహకరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గసభ్యులకు, దాతలకు, పూజా కార్యక్రమాల్లో వారికి కార్యదర్శి సత్య చిర్ల కృతజ్ఞతలు తెలిపారు.



# మణిరత్నం చేతిలో తయారైన పొన్నియిన్ సెల్వన్...

భారీ బడ్జెట్ తో మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'పొన్నియిన్ సెల్వన్' రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో ఫస్ట్ పార్ట్ 'పి.ఎస్.1' సెప్టెంబర్ 30న పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు రెడీ అయ్యింది. ఇప్పటికే టీజర్, సాంగ్స్ తో అంచనాలు భారీగా పెంచేసిన ఈ హిస్టారికల్ డ్రామా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజయ్యింది. కల్కి కృష్ణమూర్తి రాసిన 'పొన్నియన్ సెల్వన్' నవల ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాలో విక్రమ్ ఆదిత్య కరికాలన్ గా నటించగా.. వందియదేవన్ గా కార్తీ, పొన్నియన్ సెల్వన్ గా జయం రవి కనిపించబోతున్నారు. నందిని పాత్రలో ఐశ్వర్య రాయ్, కుందవనిగా త్రిష అలరించబోతున్నారు. ఇంకా.. ఇతర కీలక పాత్రల్లో ప్రకాశ్ రాజ్, శరత్ కుమార్, శోభిత ధూళిపాల, ఐశ్వర్య లక్ష్మి, విక్రమ్ ప్రభు వంటి వారు నటించారు. ఈ హిస్టారికల్ డ్రామాకి ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని సమకూరుస్తున్నాడు. మొత్తంమీద.. మూడున్నర నిమిషాల ట్రైలర్ తో అంచనాలు భారీగా పెంచేసిన 'పొన్నియన్ సెల్వన్' దసరా బరిలో విడుదల తర్వాత ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.



# శ్రీలీలతో రవితేజ 'ధమాకా'



మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న చిత్రం ధమాకా. త్రినాథరావు నక్కిన దర్శకుడు ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. రవితేజ, శ్రీలీల తొలి కాంబినేషన్ చిత్రమిది. ఈ చిత్రం నుండి ఇటీవల విడుదలైన మొదటి పాట 'జింతాక్'కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ధమాకా చిత్ర యూనిట్ నుండి కొత్త అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రం గ్లింప్స్ బుధవారం విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కలర్‌ఫుల్‌గా, రొమాంటిక్‌గా కనిపిస్తోంది. రవితేజ శ్రీలీలని తన దగ్గరికి తీసుకొని, ఆమె కళ్ళలోకి ప్రేమగా చూస్తుండగా శ్రీలీల కాస్త టెన్షన్ పడుతూ అయోమయంగా చూడటం ఆకట్టుకుంది, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. 'డబుల్ ఇంపాక్ట్' అనే ట్యాగ్‌లైన్ తో వస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించగా, కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# టాలీవుడ్‌లో విషాదం...రెబల్‌స్టార్ కృష్ణంరాజు మృతి



తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న రెబల్ స్టార్ కృష్ణంరాజు ఇక లేరు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు తుది శ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలను హైదరా బాద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు.

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో 1940 జనవరి 20న కృష్ణంరాజు జన్మించారు. కృష్ణంరాజు పూర్తి పేరు ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు. 183 సినిమాల్లో రెబల్ స్టార్ కృష్ణంరాజు నటించారు. తర్వాత రాజకీయాల్లో ప్రవేశించి కేంద్ర మంత్రిగా పనిచేశారు. కృష్ణంరాజు మృతి తెలుగు చిత్ర సీమకు తీరని లోటని పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. 1966లో 'చిలకా గోరింక' చిత్రంతో కృష్ణం రాజు తెలుగు సినీ రంగ ప్రవేశం చేశారు. తాండ్ర పాపారాయుడు, బొబ్బిలి బ్రహ్మన్న, కటకటాల రుద్రయ్య, వినాయక విజయం, రంగూన్ రౌడీ, ధర్మాత్ముడు, బావ బావమరిది, బ్రహ్మనాయుడు, త్రిశూలం, భక్త కన్నప్ప, మనఊరి పాండవులు, అమరదీపం, సీతారాములు వటి పలు హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు. ప్రభాస్‌తో కలిసి బిల్లా, రెబల్, రాధేశ్యామ్ చిత్రాల్లో ఆయన నటించారు. 1977, 1984లో కృష్ణంరాజు నంది అవార్డులు గెలుచుకున్నారు. 1986లో 'తాండ్రపాపారాయుడు' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు సొంతమైంది. కృష్ణం రాజు రాజకీయాల్లో కూడా రాణించారు. బీజేపీ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికైన కృష్ణంరాజు.. వాజ్‌పేయి కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా సేవలందించారు. కాకినాడ, నరసాపురం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ పార్టీలో చేరారు. కొన్నాళ్లకు ప్రజారాజ్యం పార్టీకి కృష్ణం రాజు రాజీనామా చేశారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరారు.

Sri Venkateshwara
Infra Developers

# Sri Venkateshwara Developers

## Completed Projects :

Sri Venkateshwara's Electronic County @ Maheswaram
DTCP Approved Layout
Confirmed In LP No. 299/08/HRO/H2

Sri Venkateshwara's NASA COUNTY @ Annaram Village
DTCP Approved Layout

Sri Venkateshwara's Orange County @ Shadnagar & Raikal

Sri Venkateshwara's Fab City
Pendyal Village, Maheswaram
DTCP Approved Layout

## Ongoing Projects :

Sri Venkateshwara's New City Enclave @ Kothur

Nasa County Phase 2 @ Raikal, Shadnagar.

Samruddhi farms @ Arutla, Kandi.

hmda Approved Layout
000023/LO/Plg/HMDA/2020

DTCP Approved Layout
T.L.P. No. 257/2021/H

30 Acres of Prestigious Mega Farm Project

**For Bookings Please Call : 72879 37702**

Visit us : www.svinfradevelopers.com/



**SRI VENKATESHWARA INFRA DEVELOPERS**

P.V.R Complex Building, 2nd Floor, Near Appolo Pharmacy, Shaikpet Dargha, Hyderabad.

# హైదరాబాద్ లోని నిర్మాణ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న
## రాధే కన్ స్ట్రక్షన్స్ నుండి వస్తున్న మరొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ “ రాగా”



హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రాధే కన్‌స్ట్రక్షన్స్ ఇండియా నుంచి వస్తున్న అనేక ప్రాజెక్టులలో రాగా విల్లా ఒకటి. కస్టమర్ల కలలకు సాకారం చేయడంలో ఎల్లప్పుడూ ముందుండే రాధా కన్ స్ట్రక్షన్స్ ఈ ప్రాజెక్టును కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నిర్మిస్తోంది. వరల్డ్ క్లాస్ క్వాలిటీ మెటీరియల్‌తో, ఆకట్టుకునేలా నిర్మాణాలను చేయడంలో పేరు పొందిన అనుభవశాలులతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

తెలంగాణలోని రామచంద్రాపురం (మండలం), సంగారెడ్డి (జిల్లా)లోని వెలిమెల సమీపంలో నివాస ప్రాజెక్టులలో అద్భుతమైన కొత్త సాన్నియా రాగాను కస్టమర్లకు రాధా కన్ స్ట్రక్షన్స్ పరిచయం చేస్తోంది. హెచ్‌డిఎం పరిమితుల్లోకి వచ్చే 24.5 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న విలాసవంతమైన గార్డెన్ విల్లా ప్రాజెక్ట్ ఇది. ఈ ప్రాజెక్ట్‌లో 220 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లాట్ సైజుల్లో 290 విల్లాలు నిర్మించనున్నారు. హెచ్ఎండిఎంఎ పరిమితుల్లో వచ్చే ఈ ప్రాజెక్టును లగ్జరియస్ గార్డెన్ విల్లా ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం స్థలం 28 ఎకరాలు.

గేటెడ్ కమ్యూనిటీ లగ్జరీ విల్లాలు 220 చదరపు అడుగుల మధ్య ఉండే ప్లాట్ సైజుల్లో నిర్మించబడతాయి. 220 స్క్వేర్‌యార్డ్స్ నుండి 800 స్క్వేర్‌యార్డ్స్ వరకు, మరియు 3600 స్క్వేర్‌ఫీట్ నుంచి 6500 స్క్వేర్‌ఫీట్ వరకు బిల్టప్ ఏరియాతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టులో ఎన్నో సౌకర్యాలను కస్టమర్లకు కల్పిస్తున్నారు. ప్రకృతితో కూడిన సంపన్నమైన మరియు రాజీపడని జీవనశైలిని మీకు అందించేలా నిర్వాహకులు దీనిని రూపొందిస్తున్నారు. విశాలమైన ఫ్లోర్ ప్లాన్‌లు, ఖరీదైన ఇంటీరియర్స్ మరియు 10,000 స్క్వేర్‌ఫీట్ ఇండోర్ మరియు అవుట్‌డోర్ సౌకర్యాలతో ఈ విల్లాలు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. లగ్జరీ జీవితాన్ని ఈ విల్లాలు అందించేలా నిర్మాణాలు చేస్తున్నారు. దానికి తోడు ప్రకృతితో మమేకమయ్యేలా చుట్టూ వాతావరణం కూడా కనిపిస్తుంటుంది.

కిడ్స్ ప్లే ఏరియా, 30 ఫీట్ వైడ్ బ్యాక్‌యార్డ్, అన్నీ సౌకర్యాలతో క్లబ్ హౌస్, రెస్టారెంట్‌లు ఇందులో ఉన్నాయి. ఇలా ఎన్నో సౌకర్యాలతో లగ్జరీ లైఫ్‌స్టైల్‌ను మీకు అందిస్తున్న ఈ విల్లాలకు సంబంధించి మరిన్ని వివరాలకోసం ఇక్కడ చూడండి.

https://radheyconstructions.com/raaga/
Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley,
Near Care Hospital, Gachibowli,
Hyderabad, Telangana 500032.
+91 91-00-525252
+91 91-00-767676

# హైదరాబాద్‌లో ఐస్ప్రౌట్ సెంటర్

హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ‘ఐస్ప్రౌట్’ తాజాగా మరో ప్రీమియం సెంటర్‌ను ప్రారంభించింది. నిర్వహిస్తున్న సెంటర్లలో ఇది ఆరోది. దేశవ్యాప్తంగా సంస్థకు ఇది పదోది. కోవిడ్ పరిణామాల నేపథ్యంలో కొనసాగుతున్న వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలికి ఆఫీస్ సంస్కృతిని పునరుద్ధరించుకోవాల్సిన సమయం వచ్చిందని తెలంగాణ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఆఫీస్ వర్క్‌స్పేస్ విభాగంలో అంకుర సంస్థలకు ప్రోత్సాహమందించే ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీలోని మై హోమ్ వేదికగా ఈ ప్రీమియం సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. కరోనాతో వర్క్ ఫ్రం హోమ్‌కు పరిమితమైన ఐటీ ఉద్యోగులు ఇప్పుడిప్పుడే కార్యాలయ బాట పడుతున్నట్లు చెప్పారు.



మహాభారత సంప్రదాయ ఇతివృత్తంతో రూపొందించిన సాఫ్ట్‌వేర్ స్పేస్ ఆకట్టుకుందని, ఇలాంటి వేదికలు మరింత విస్తరించాలని జూపల్లి రామేశ్వర్ రావు పేర్కొన్నారు. ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్ సీఈవో పాటిబండ్ల సుందరి మాట్లాడుతూ... వ్యాపార రంగంలో వినూత్న ఆలోచనలున్న వారిని మంచి ఎంటర్‌ప్రైజెస్‌గా మార్చడానికి అవసరమైన అంతర్గత నిపుణుల బృందం తమవద్ద ఉందన్నారు. 85 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 1,400 మంది కూర్చోవడానికి వీలుంటుంది. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, చెన్నై, పుణె, బెంగళూరులల్లో ఆఫీస్ కార్యాలయాలను ఏర్పాటు చేసిన సంస్థ.. భవిష్యత్తులో నోయిడా, కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబైకి విస్తరించే యోచనలో ఉన్నట్లు కంపెనీ కో–ఫౌండర్ శ్రీని తెలిపారు. నగరంలోనే కాకుండా విజయవాడ, చెన్నై, పూణే, బెంగళూరు, నోయిడా, గుర్గావ్, కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబైలలో కూడా తమ వర్కింగ్ స్పేస్‌లను ప్రారంభించనున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాజె క్ట్స్ వైస్ ప్రెసిడెంట్ శేషు, మణివణ్ణన్ తదితరులు పాల్గొన్నారు.

NCC Urban

30+ years of Delivering Excellence

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE

Integrated township
with gated community


6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover.
Few Flats are available in Block-8 to 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors

Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

Premium Blocks - 9 & 10
with 3380sft units





All set and ready.
Few flats just left for you
for a Grandeur Living

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex





Toll-Free: 767-100-4000
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



Corporate Office : # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353